# క్రొత్తజన్మ

## (The New Birth)

యోహాను 3:1–8..."మీరు క్రొత్తగా జన్మించవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు.

పాత విత్తనము తప్పక చనిపోవలయునని మనము ఎరుగుదుము, పాత విత్తనములోనుండి క్రొత్తది రాకమునుపు, అది తప్పక చనిపోవలసియున్నది, సంపూర్ణముగా, చనిపోవుట మాత్రమేకాదు, కాని చనిపోయిన పిదప కుళ్ళి పోవలసియున్నది. అది సత్యమని మనము ఎరుగుదుము. క్రొత్త జన్మలో కూడా అదే రీతిగా వున్నది. మనము ఎన్నడూ వెళ్ళము, కాని క్రొత్తగా జన్మించినపుడు మనము ముందుకు వెళతాము.

ఆకారణముచేతనే ఈదినమున, మనకు నిజమైన క్రొత్త జన్మలు అనేకము లేవు. దానికి కారణము విత్తనము బహుశ వాక్యముతో లేక ఆవ్యక్తితో జాలిపడుచున్నది, కాని, వారు వున్న పాత్ర క్రమములో నుండి కుళ్ళిపోవుటకు ఇష్టపడుటలేదు. దానిలో నుండి బయటకు వచ్చుటకు వారు ఇష్టపడుటలేదు. వారు పాతిక్రమములోనే యుండి, క్రొత్త జన్మ పొందినవారుగా లేక ఈయుగము యెక్క వర్తమానముగా చెప్పుకొనుచున్నారు.

దానిని మనము లూథరుకాలములో, వెస్లీకాలములో, పెంతికొస్తుకాలములో, మరియు అన్నియుగములలో కనుగొన్నాము. వారు ఇంకనూ పాతక్రమమునే అంటిపెట్టుకొనియుండి, ఇంకనూ దీనికి చెందినవారుగా చెప్పుకొనుచున్నారు. కాని క్రొత్తదానిని తెచ్చుటకు ఆపాతయుగపు క్రమము చనిపోవాలి, క్రుళ్ళిపోవాలి, వారు ఇంకనూ దానికే అంటిపెట్టుకొనియున్నారు. గమనించండి. పాతక్రమము చనిపోయినదని వారికి తెలియును, కాని దాని నుండి క్రుళ్ళిపోవటానికి మాత్రము వారు ఇష్టపడరు. ఇప్పుడు, క్రుళ్ళిపోవుట అనగా, అదినిజానికి అంతము చెందుట.

వారి తిరిగి జన్మించియున్నారని ఒక వాదన వున్నప్పుడు... కాని ఒక వాదన కేవలము ఒక పుట్టబోవు గురుతుమాత్రమే, క్రుళ్ళిపోవుట నూతన జన్మను ఇచ్చును. వెస్లీ యుగముగుండా మరియు అన్ని యుగములగుండా మనము క్రుళ్ళిపోయిన రీతిగానే నీవును దాని నుండి క్రుళ్ళిపోవలసియున్నది. కాని దాని విషయము ఏమిటంటే, క్రొత్త జన్మ పుట్టినతరువాత... లూథరు ఒక వాక్యముతో ముందుకు వచ్చియున్నాడు: "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును". రోమా 1:17). మంచిది, అతడు

ఇంకెంత మాత్రము పాత క్రమమును అంటి పెట్టుకొని యుందలేదు. అతడు దాని నుండి బయటకు రావలసియున్నది.

తరువాత కాల్వినిష్టులు, ఆంగ్లికన్ సంఘమును ఆస్థితిలోనికి తెచ్చినపుడు, (కాల్వినిష్టుల సిద్ధాంతము క్రింద), చివరకు దేవుడు ఒక ఆర్మేనియన్ సిద్ధాంతమును లేవనెత్తెను (అతడే జాన్వెస్లీ)... క్రొత్తది వచ్చుటకుగాను, పాతక్రమము చనిపోవలసియుండెను. మరియు వెయుగము ముగించబడినపుడు, చిన్నయుగములన్నియు (లేక రేకులవలె) వెస్లీ కాలములో కాండము యొక్క కుచ్చువలె వాటినుండి బయటకు వచ్చియున్నవి. చూశారా, వరముల పునరుద్ధరణతో పెంతికొస్తు బయటకు వచ్చినపుడు వారు బాప్టిస్టు, ప్రెస్బిటేరియన్, పిలిగ్రిమ్ హోలీనెస్, నజరీన్, క్రీస్తుసంఘముగా పిలువబడిన వాటన్నిటినుండి వారు బయటకు రావలసియుండెను, బయటకు క్రొత్తజన్మను అంగీకిరించుటకు, వారు దాని నుండి బయటకు వచ్చి, దాని నుండి క్రుళ్ళిపోవలసియుండెను.

ఏవిధమైన అనుమానపు చాయలు లేకుండా మనము లవొదికయసంమ కాలములోయున్నాము. ఇప్పుడు, ఆమె యొక్క వర్తమానికుడు మలాద్ 4:5-6 లో వాగ్దానము చేయబడియున్నాడు. దానిని చేయుదునని ఆయన వాగ్దానము చేసియున్నాడు. దాని వర్తమానము ఏదనగా ప్రజలను తిరిగి వాళ్ళమునొద్దకు తెచ్చుటయే. మలాకి 4 ఆప్రకారము ఆమె క్రొత్త జన్మము ప్రసవించవలసియున్నది.

సహసంబంధమైన ప్రతిదీ ఆత్మసంబందమైన దానికి మాదిరిగా వున్నది. అది మీకు తెలుసునా? దేని సంబంధములేకుండా, సహజసంబంధమైన ప్రతిదీ ఆత్మసంబందమైన దానికి మాదిరిగా వున్నది. ఉదాహరణకు, ఈరీతిగా, మనము క్రీస్తు శరీరములోనికి పుట్టినపుడు, ఆయన జన్మను తెచ్చుటకు మూడు మూలపదార్ధములు కావలయును. ఆయన చనిపోయినపుడు ఆమూడు మూలపదార్ధములే క్రీస్తు శరీరము నుండి బయటకు వచ్చినవి. ఆయన శరీరము నుండి నీరు, రక్తము, ఆత్మ వచ్చియున్నవి. అది అవునంటారా? మూడు మూలపదార్ధములగుండా వెళతాము, అదే నీతీకరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మ బాప్తిస్మము, అది అంతయు ఒకే పనిలో వుండవచ్చును. కానిదానికి... కాని నీవు శు ద్దీకరించబడకుండా, నీతీకరించబడిన స్థితిలోనేయుండవచ్చు. నీవు ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచి ఇంకనూ మురికిని నీతో కొనిపోగలవు. కాని పరిశుద్ధాత్మ లేకుండా, నీవు సంపూర్ణముగా నీతికరించబడి, శుద్ధమైన జీవితమును జీవించవచ్చు.

ఇప్పుడు, దేవుడు కూడా మూడులో పరిపూర్ణమైయున్నాడని మనము గ్రహించగలము. కృపాసంఖ్య ఐదు, ఏడు ముగింపు, లోకము పూర్తిచేయబడినట్లుగా దేవుడు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలో సంపూర్ణము చేయబడ్డాడు. అది దైవత్వము యొక్క సంపూర్ణతయైయున్నది. ఒకే దేవుని మూడు ప్రత్యక్షతలు, ఒకే కార్యాలయము యొక్క మూడు గుణలక్షణములు లేక దైవత్వములోని మూడు కార్యాలయములు.

ఇప్పుడు, సంఘమునకు కృప యొక్క పరిపూర్ణతలో కూడా మూడు అడుగులు వున్నవి. నీతికరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము, క్రొత్త జన్మ ఆమూడిటితో కలిసియున్నవి. సహజమైన పుట్టుకవలె, దానికి మాదిరిగా వున్నది. ఒక ఒక బిడ్డకు జన్మనిచ్చినపుడు, మొదటగా వచ్చునది నీరు, తరువాత రక్తము, ఆతరువాత జీవము (అనగా బిడ్డ). 1 యోహాను 5:7లో బైబిలు చెప్పియున్నది," పరిశుద్ధాత్మ, ఈ మూడును ఒక్కటైయున్నవి. భూమిమీద సాక్షమిచ్చుచున్నవి మూడు, నీరు, రక్తము మరియు ఆత్మ, ఈమూడు ఏకీభవించియున్నవి.

ఇప్పుడు, తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ఒక్కటైయున్నారు. కుమారుని కలిగి యుండకుండా నీవు తండ్రిని కలిగియుండలేవు, పరిశుద్ధాత్మను కలిగియుండకుండా నీవు కుమారుని కలిగియుండలేవు. కాని శుద్ధీకరించబడకుండా నీతికరణము పొందవచ్చును. పరిశుద్ధాత్మతో నింపబడకుండా నీవు శుద్ధీకరించబడవచ్చును. ప్రకృతి యొక్క క్రమములో మనము దానిని ఋజువుచేసియున్నాము.

పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము అనగా ఏమిటి? క్రీస్తు యొక్క శరీరములోనికి, ఆత్మనీకు బాప్తిస్మము ఇచ్చుచున్నాడు (1కొరింథీ 12:13). అది నూతన జన్మయైయున్నది. నీవు మార్పు మనస్సు పొందిన తరువాత ఆయన వాక్యమునువిని) మంచి మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరముగా నీవు నీటిలో బాప్తిస్మము పొందిన తరువాత, దేవుని ఆత్మ నీలోనికి వచ్చి నిన్ను నింపుచున్నది. (అ?కా? 2:38).

నీవు నిజమైన విత్తనమైతే, నీవు ఆవాక్యమును వింటావు, అప్పుడు ఆత్మ, క్రీస్తు శరీరములోనికి బాప్తిస్మము ఇచ్చి, నిన్నునింపి, నీకు అధికారమిచ్చును. మరియు నీవు నీదినమునకు మరియు యుగమునకు చెందిన వాక్యమును స్వీకరింతువు. (1 థెస్స 1:2- 6).

కాబట్టి నూతన జన్మ ఒక చిక్కుయైయున్నది. నీవు చేయుదువని ఊహించని కార్యమును అది నీతో చేయించును, నీవు ఒక వీధిసందులో నిలబడి తంబుర వాయిస్తావు. లేక దేవునికి మహిమఅని, నీవు పాడుతావు. హల్లెలూయ. దేవునికి స్తోత్రము. దేవునికి మహిమ. ఎందుచేత, నీవు ఒక వెట్టివానివలె ప్రవర్తిస్తావు. అదే అది అపొస్థులకు చేసేనది. అదే అది కన్య మరియకు చేసినది. ఆమె మత్తురాలి వలె ప్రవర్తించినది. ఆమె సమాజంలో ఒక చిక్కుగా యుండెను. కాని జీవము బయటకు వచ్చుటకు, అది చిక్కేకావలెను. ఆమెన్.

ఏదనను చనిపోయి, క్రుళ్ళిపోనంతవరకు దాని నుండి జీవము బయటకు రాదు. ఒక మనిషి, తన సొంత తలంపులకు క్రుళ్ళిపోనంత వరకు, క్రీస్తు అతని హృదయములోనికి ప్రవేశించలేదు. "ఇప్పుడు నీవు వేదిక యొద్దకు నడిచివెళ్ళి, అవును ప్రభువా, నేను ఒక చక్కని వ్యక్తిని అని చేస్తాను అని నీకై నీవు ఆలోచిస్తూ ప్రయత్నిస్తున్నంత వరకు ఏమీ కాదు".

నీవు చనిపోయిన నీ తలంపులకు అక్కడే తిన్నగా క్రుళ్ళిపోవలసియున్నది. పరిశుద్ధాత్మ నిన్ను స్వాధీనపర్చుకొని, నీతో ఆయన ఏమి చేస్తాదో దానిని చేయనిమ్ము. దానితో నీవు ఒక రకమైన చిక్కులోనికి వెళ్ళుము. అది కఠినముగా వినిపించవచ్చు, దైవదూషణకాదు, కాని అది సత్యమైయున్నది. నీవు దానిని గ్రహించగలుగునట్లు, దానిని ఎలా రంధ్రము చేయాలో నేను ఎరిగిన ఒకే మార్గము అది ఒక్కటే.

నేను కొంత చెప్పబోవుచున్నాను. అది మీలో లోతుగానానాలని కోరుచున్నాడు. దేవుడు సహాయము చేయునుగాక. ఈదినమున పరిశుద్ధాత్మను పొందియున్నామని ఎంతో పిలువబడే సంఘము యొక్క ఉద్దేశ్యములతో కూడిన భాగము అక్కడ వున్నది. వారు ఎంతగానో మూఢ భక్తిని నిర్మించుకొని పరుగెత్తుచున్నారు. కారణము వారు వాక్యమును గౌరవించుటలేదు.. వారు కేవలము కలిసి వెళ్ళుచూ, “ఓ, మేము గొప్ప కూటమును కలిగియున్నాము, హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ, అని అంటారు.

నీవు దానిని చేసినపుడు, నీవు ఆత్మఫలమును కలిగియుండలేవు. అప్పుడు నీవు నూతన ఆత్మలో చనిపోవుదువు. దానిని చేయుట నీవు అలవాటు లేదు. కాని దేవుడు నీకు నూతన ఆత్మను ఇవ్వవలసియున్నది (కీర్తన 51:10-11). ఎందుచేత, నీవు కలిగియున్న ఆత్మద్వారా, నీతో నీవే కలిసి ముందుకు సాగలేవు. అలాంటప్పుడు నీవు దేవునితో కలిసి ఎలా వెళ్ళగలవు?

కాబట్టి దేవుడు నీకు నూతన హృదయమును ఇవ్వవలసియున్నది, అతుకులు వేసినది. కాదు, ఒక నూతన హృదయము. అది నీవు ఆలోచించు నీబుద్ధి కుశలత, ఒక క్రొత్త ఆలోచనా సరళి. అప్పుడు నీకు ఆయన ఒక క్రొత్త ఆలోచనా సరళిని ఇచ్చినపుడు, అవును అది నిజము. బైబిలు నీకు అనువైనదిగా కనబడుతుంది. ఇదివరకు నేను దానిని నమ్మేవాడను కాను. కాని ఇప్పుడు నమ్ముచున్నాను.” అక్కడే నీగొప్ప ఉజ్జీవము ఉన్నది చూశారా? వారంటారు, “అవును, నిశ్చయముగా నరకమునకు వెళ్ళుట నాకు ఇష్టము లేదు. నేను క్రీస్తును అంగీకరించగోరుచున్నారు”. అది మంచిదే, అది నిజము. అది కేవలము నీమొదటిది....?

దాని తరువాత ఆయన చెప్పాడు, “అప్పుడు నేను మీకు నూతన ఆత్మను ఇస్తాను”. ఏమిటది? ఒకక్రొత్త ఆశ, “నేను సరైన దానిని చేయగోరుచున్నాను”.

“ఇప్పుడు నేను క్రైస్తవుడనని నాకు తెలుసు. నేను... ఇంకొకసారి పొగత్రాగి దానిని విసరివేస్తాను. ఈరాత్రికి నేను ఇంటియొద్దనే యుంటాను, నీకు తెలుసా, నేను... ఇలాటి చిన్న చిన్నవి, అది ఖచ్చితముగా... అవ్వ ఒక్క క్షణము ఆగినది. ఆమె చేసినదల్లా అది ఒక్కటే.

కాని ఇప్పుడు, అది నూతన ఆత్మయైయున్నది. ఇప్పుడు లేఖనము యొక్క క్రమమును గమనించండి. నీవు నూతన హృదయమును మరియు నూతన ఆత్మను పొందిన తరువాత,

ఆయన అన్నాడు, "నేను మీలో నా ఆత్మను ఉంచుతాను"... చూశారా? ఓ, ఎలాటి? అదే లేఖనము, అదే చెప్పుచున్నది. అదే క్రమము, లేఖనముల యొక్క గణాంకము మరియు వరుసక్రమము, ఒక క్రొత్త హృదయము యొక్క ఆత్మ, మరియు తరువాత నా ఆత్మ (యెహెజ్కేలు 36:24-29).

దేవుని యొక్క క్రొత్త హృదయమును ఆయన నీలోయుంచాడు, నీ మధ్యలోనే తిన్నగా దానిని యుంచాడు. అదే నీజీవనాడి. అక్కడనుండియే నీ ఉద్రేకములు బయటకు వెళ్ళును. అదే నూతన హృదయము యొక్క కేంద్రములోనే తిన్నగా నీ నూతన ఆత్మ ఉంచబడినది. తరువాత దేవుని ఆత్మ, నీనూతన యొక్క కేంద్రములో తిన్నగా ఉంచబడినది, మరియు అక్కడ అది నీ ఉద్రేకములను నియంత్రించును.

ఒకే ఒక సంఘమున్నది. నీవు దానిలోనికి వెళ్ళే ఒకే మార్గము, అది నూతన జన్మద్వారా, నీవు యేసుక్రీస్తు యొక్క సంఘములోనికి పుట్టియున్నావు మరియు శరీరములో ఒక సభ్యునిగా, పరలోకము యొక్క ఆత్మసంబంధమైన ప్రతినిధిగా యున్నావు. అప్పుడు క్రీస్తునితో యున్నాడని అది గురుతైయున్నది, ఆయన నీగుండా జీవించును.

క్రైస్తవులారా, ఓ, నీవు దేవునితో వ్యక్తిగతమైన భాంధవ్యమును తప్పక కలిగియుండవలెను. నీవు ఒక దేవుని కుమారునిగా యుండుటకు, నీవు తప్పక దేవుని బంధువైయుండవలెను. నీవు ఒక కుమారునిగా యుండుటకు, ఆయన తప్పక నీతండ్రియై యుండవలెను. కేవలము ఆయన కుమారులు మరియు కుమార్తెలు మాత్రమే రక్షింపబడతారు. సంఘసభ్యులు కాదు, కాని ఆయన కుమారులు మరియు కుమార్తెలు. దానిని ఉత్పత్తి చేయనది. ఒక్కటి మాత్రమే యున్నది. అది నూతన జన్మయైయున్నది. నూతన జన్మమాత్రమే దేవునితో నీకు బాంధవ్యమును ఉత్పత్తిచేయును. అది నిజముకాదా? కుమారులు కుమార్తెలు.

తరువాత ఇది జరిగినపుడు, అప్పుడు "మనము తిరిగి జన్మించిన తరువాత మనము ఏమిచేస్తాము"? నన్ను చాలా మంది ఆప్రశ్నఅడుగుతారు. "బ్రదర్ బ్రెన్హాం, తరువాత నేను ఏమిచేయాలి? నీవు తిరిగి జన్మించియున్నటైతే, నీపూర్తి స్వభావము మార్పు చెందియున్నది. నీవు ఒకప్పుడు ఆలోచించిన కార్యములకు చనిపోతావు.

మంచిది, నీవంటావు, "బ్రదర్ బ్రెన్హాం, నేను సంఘములో చేరినపుడు, నేను దానిని పొందియున్నాను". మంచిది, తరువాత దేవుడు, యేసుక్రీస్తు నిన్న, నేడు మరియు నిరంతరము ఏకరీతిగాయున్నాడని చెప్పినపుడు, ఆయన ఇంకనూ రోగులను స్వస్థపర్చును, ఆయన ఇంకనూ దర్శనములను చూపుము "కాని, బ్రెన్హాం సోదరుడా, నాసంఘము దానిని...." ఇప్పుడు నీవు తిరిగి జన్మిచలేదు. చూశారా? నీవు అలా ఉండలేవు, కారణము స్వయముగా ఆదేవుడే, ఆయన జీవము నీతో యున్నట్లైతే నీవు నీతండ్రి జీవములో యున్నట్లుగా, ఆదేవుని జీవమే నీలో యున్నట్లైతే, క్రీస్తులోయున్న ఆ ఆత్మే నీలో యున్నటైతే,

యేసులో జీవించిన ఆత్మ దీనిని వ్రాసి, మరలా నీలోనికి తిరిగివచ్చి ఎలా దానిని కాదనగలదు? చూశారా? దానిని అది చేయలేదు. ప్రతిమాట ఆవునని అది ఒప్పుకొనును.

ఇది జరిగినపుడు, నీవు తరువాత చేసే పని ఏమంటే, క్రొత్త జన్మనుండి నీలోనికి వచ్చు ఆత్మను నీవు కనుగొంటావు, మరియు దేవుడు తన వాక్యములో నిన్ను చేయమనే ప్రతిదానిని నీవు చేస్తావు మరియు నమ్ముతావు. నీవు చేయమని బైబిలు ఉదహరించు ప్రతిదానికి నీవు "ఆమెన్"తో ఒప్పుకొంటావు. నీవు దానిని పొందువరకు దివారాత్రులు ఆగకుండా ముందుకు కొనసాగుతావు. అది నిజము. అది నిజము. మరియు ఈ సమయమంతటిలో, నీవు నిశ్చయముగా అన్నిటికి పైగా ఆత్మయొక్క ఫలమును కలిగియుంటావు (గలతీ 5:22).

నీవంటావు, "నేను భాషలతో మాట్లాడనా? నీవు దానిని చేయవచ్చు లేక చేయలేకపోవచ్చు. "నేను కేకలు వేయనా"? నీవు దానిని చేయవచ్చు లేక చేయలేకపోవచ్చు. కాని ఒకటి నీవు నిశ్చయముగా చేస్తావు. అదేమనగా నీవు ఆత్మఫలమును కలిగియుంటావు. మరియు ఆత్మఫలమేదనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, విశ్వాసము, ఆశానిగ్రహము, సాత్వికము, దయాళుత్వము, సహనము, నీకోపముకాదు, గుర్తుంచుకో, నీవు కోపమును కలిగియున్నపుడు, అది పరిశుద్ధాత్మను విషము చేసి నీనుండి వెళ్ళగొట్టును. చూశారా? నీవు ఒక స్థలమునకు వెళ్ళి, అప్పుడు నీకు ఎదురుపడు ప్రతివ్యక్తితో నీవు వాదించగోరినట్లైతే, నీలో ఏదో తప్పుయున్నది. ఒక స్థలమునకు వెళ్ళినప్పురు అక్కడ ఒక సేవకుడు బైబిలు నుండి ఒకదానిని చదివి ఫలానిది చేయటము తప్పు అని అంటాడు. గుర్తుంచుకోండి, అక్కడ క్రైస్తవ్యము అనునది ఏమిలేదు. "వారి ఫలముల వలన మీరు తెలుసుకొందురు". దానినే యేసు చెప్పాడు.

(మత్తయి 7:15-20).

అదే దేవుని వాక్యమైతే, దేవుడు అలాచెప్పియుంటే, నీలో యున్న ఆత్మ ప్రతిసారి దానితో ఏకీభవించును. "కారణము నిజమైన పరిశుద్ధాత్మ వాక్యముతో ఏకీభవించును, కారణము వాక్యము జీవమును మరియు ఆత్మయైయున్నది. నామాటలు జీవమైయున్నవి. (యోహాను 6:63), నీవు నిత్యజీవమును ఎలా నిరాకరించాను? చూశారా? దేవునిని ఎలాటి వ్యక్తిగా నీవు చేయగలవు? నీవు క్రైస్తవుడవైయున్నావని ఎరిగియుండుట ఒక విషయమై యున్నది. నీవు దేవుని వాక్యములతో సంపూర్ణముగా సమ్మతించినపుడు, నీవు నీశత్రువులతో ప్రేమను కలిగియుంటావు (మత్తయి 5:43-48).

ఎవరో అన్నారు, "మంచిది, అతడు ఒక పరిశుద్ధబండ తప్ప ఏమీకాదు". మరియు ఎఎసీవు దేనిలోనికో వెళతావు..ఓ, జాగ్రత్త, జాగ్రత్త... కాని నీవు నిజముగా అతనిని ప్రేమించియున్నావని ఎరిగినపుడు, వారు ఏదిచేసినప్పటికి ఫరవాలేదు, నీవు ఇంకనూ వారిని ప్రేమిస్తావు, అప్పుడు నీవు కనుగొనుట ప్రారంభిస్తావు....

మరియు నీ సహనము ఎంతవరకు వెళుతుదంటే, చివరకు దానిని అంతము వుండదు. ఎవరైనా నీగురించి పదే పదే ఏదైనా చెపుతున్నపుడు, “మంచిది, నీవ ఏమి చెపుతున్నావో నేను లెక్క చేయను....” నీవు లేపబడవద్దు. నీవు లేపబడినట్లైతే, నీవు మరలా వారితో మాట్లాడటానికిముందు, నీవు మొదటగా వెళ్ళి ప్రార్ధన చేయుటమంచిది. చూశారా? అవును, వాదములలోనికి వెళ్ళవద్దు. వాదము చేయుటకు ఇష్టపడవద్దు. సంఘములో ఎవరైన లేచినిలబడి, “అదేమిటో నీకు తెలుసా? ఫలానా వ్యక్తి అది చేశాడు, ఫలానా వ్యక్తి అది చెప్పటం నీవు చూచినట్లైతే,” సోదరుడా అది సిగ్గుకరమైన సంగతి అని నీవు చెప్పు”..

కాని నీవు, ఓ, అది అలాగా? అని చెప్పినట్లైతే, ఆసిగ్గుమాలిన సంగతిని నీవు విన్నట్లైతే? గమనించుము, పరిశుద్ధాత్మ ఒక మురికి గుంటకాదు. చూశారా? కాదు కాదు. కాదు. కాదు. పరిశుద్ధాత్మచేత ఆక్రమించబడిన హృదయము పవిత్రతతో పూర్తిగా నింపబడియుంటుంది, అపకారమును తలంచదు, అపకారమును చేయదు, అన్నిటిని నమ్ముతుంది, అన్నింటిని సహిస్తుంది, దీర్ఘశాంతము వహిస్తుంది.

వాదించవచ్చు, ఒక కుటుంబము వాదించుటలోనికి వెళ్ళినపుడు, వారితో నీవు వాదించవద్దు. ఇప్పుడు వాదించవద్దు. చూశారా? కోపము కోపమును పెంచును. మొదటి విషయము నీకు తెలుసా, నీవు తిరిగి వాదిస్తున్నపుడు, నీవు పరిశుద్ధాత్మ నీనుండి. వెళ్ళిపోవునట్లుగా నీవు పరిశుద్ధాత్మను దుఖపరుస్తావు. అప్పుడు పరిశుద్ధాత్మ ఎగిరిపోవును. అది నిజము. కోపము కోపమును పెంచును మరియు ప్రేమ ప్రేమను పెంచును. నిండైన ప్రేమతో వుండుము. యేసు అన్నాడు, “మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనినిబట్టి మీరు నాశిష్యులని అందరును తెలుసుకొందురనెను”. అది పరిశుద్ధాత్మ యొక్క ఫలము: ప్రేమ (యోహాను 13:34-35).

నీకైనీవు ఒక చిన్న సృష్టికర్తవైయున్నావని, నీవు ఎరిగియున్నావా? అది నీకు తెలుసా? నిశ్చయముగా నీవు కొందరిని చూసియున్నావు, నీవు వారిని ప్రేమిస్తావు. వారు నీచుట్టూవుండాలని కోరుకుంటావు, అది ఎందుకో నీకు తెలియదు, ఆప్రేమించుచున్న వ్యక్తి, అది నీవు చూసియున్నావా? వారు ఎంతో దయగావుంటారు. నీవు వారిచుట్టూ వుండాలనుకొంటావు. వారి జీవితముద్వారా, వారు మాట్లాడే తీరును బట్టి వారి సంభాషణద్వారా వారు ఒక వాతావరణాన్ని సృష్టిస్తారు. తరువాత నీవు మరొకొందరిని చూచినపుడు, ప్రతిసారి వారినుండి ఈనీవు తప్పించుకుపోవాలనుకుంటావు. వారు ఎల్లప్పుడు దేనిగురించో చెడు మట్లాడుతుయుంటారు, ఎవరిగురించో మాట్లాడుతూయుంటారు. నా అంటారు, “ఓ, వారు అక్కడకు వచ్చి, ఎవరినో విమర్శిస్తారు. ఇప్పుడు అతడు ఇక్కడ వున్నాడు, ఈమనిషి గురించి అతడు మాట్లాడబోవుచున్నాడు. వారు చేసేదంతా మురికి తమాషా మాటలు చెప్పుకోవటం, లేక స్త్రీల గురించి ఏదో మాట్లాడటం, లేక అలాంటివేవో మాట్లాడటం, వారి చుట్టుప్రక్కలకు వెళ్ళుటకు నీవు అసహ్యించుకొంటావు. చూశారా? వారు ఒక వాతావరణాన్ని సృష్టిస్తారు.

చూడటానికి మంచి ప్రజలుగా వుంటారు. కానివారు ఆవాతావరణాన్ని సృష్టిస్తారు. నీవు ఆలోచించే కార్యములు, నీవు చేసే కార్యములు, నీచర్యలు, నీవు మాట్లాడే విషయాలు ఒక వాతావరణాన్ని సృష్టిస్తారు.

నీవు దేనివైపు చూస్తున్నావో, నీవు దేనిని చదువుతున్నావో, ఏవిధమైన మ్యూజిక్కు నీవు వింటున్నావో, నీవు ఎలాంటివారితో సహవాసము కలిగియున్నావో, దానిన బట్టి నీవు ఎలాంటి ఆత్మను నీలో కలిగియున్నావో నేను చెప్పగలను.

ఒకతను ఇలా చెప్పటం నీవు వింటావు, "నేను ఫలానాఫలానిది చేయటమా? ఆగుంపు.."గుర్తుంచుకో, అతను ఏమి చెపుతాడో లెక్కచెయ్యవద్దు, అతడు చెప్పబోయే దేనికన్నను అతని కార్యము బిగ్గరగా వినపడుతుంది. అతడు నేను ఒక క్రైస్తవుడనని (నిశ్చయముగా) చెప్పుకొనవచ్చును, మరియు అతడు ఏదైనా చేయవచ్చును. కాని అతడు ఎలాంటి జీవితమును జీవించుచున్నాడో నీవు గమనించుము. అతడు ఏమైయున్నాడో అదే చెపుతుంది.

నన్ను మీకు చెప్పనివ్వండి, ఏదో సంఘములో చేరుట చేయవద్దు. అది పనిచేయదు. నీవు తిరిగి జన్మించవలసియున్నది, ఏదో ఉద్రేకపడుటకాదు, నీవు ఏదో ఉద్రేకపడుటకాదు, నీవు ఏదో కొంత చెప్పిన దానినిబట్టి కాదు, "మంచిది, నేను కేకలు వేశాను, నేను భాషలతో మట్లాడాను. నేను ఇది, అది, మరేదో చేవాను". నీ హృదయాంతరంగములో ఏదో నిన్ను మార్చుటకు వచ్చినది. మరియు నీవు క్రీస్తులో నూతన సృష్టిగా మార్చబడ్డావు. నీవు క్రీస్తు యేసు అను వ్యక్తిని చేర్చుకొన్నావు. అప్పుడు పాతకార్యములు చనిపోయినవి, మరియు క్రొత్త కార్యములు తిరిగి పుట్టినవి, నీవు తప్పు చేసినవాటిని ఇప్పుడు దిద్దుకొంటావు, నీవు శత్రువులను ప్రేమిస్తావు, నీపేరును వ్యర్ధముగా ఉచ్చరించేవారికొరకు నీవు ప్రార్ధన చేస్తావు. అది నీవు క్రైస్తవుడవైనపుడు జరగుతుంది. చెట్టు అది కాయుఫలము వలన తెలియబడుతుంది.

యోహాను 12:20–25 లో గ్రీసుదేశస్థులు యేసును చూడగోరారు. వారు క్రిస్మస్ ఆయనను ఎన్నడూ కనుగొనలేదు, ఏదో ఒక శాఖలో వారు ఆయనను కనుగొనలేదు, ఏసిద్ధాంతములో వారు ఆయనను కనుగొనలేదు, అలాటివాటి వైపు ఆయన ఎన్నడూ చూపలేదు. అది మీకు బాగా అర్ధమైనదా? వారు చనిపోవాలని, చనిపోవుటకు వారిని సిలువవైపు సూచించాడు. "నీవు చనిపోవసియున్నదని" ఒక నిజమైన శిష్యుడు చెపుతాడు. "నేను చని పోయినపుడు ఎలా తెలుసుకోగలను?" ఈ వాక్యమంతయు సత్యమైయున్నదని నీవు గుర్తించనపుడు, అప్పుడు వాక్యము నీలో నివశించుటకు ఆరంభించును.

యేసు చెప్పినట్లుగా, "నీవు వాక్యమును అంగీకరించినపుడు ఈ వాక్యము నీలో ప్రత్యక్షపర్చబడుతుంది. అది నీలో ఏమిచేస్తుందని చెప్పబడినదో, అదే అది నీలో చేస్తుంది".

ఓ, ఈదినమున అనేకమంది వారి సొంత ఉద్దేశ్యములతో అతుక్కుపోయివుంటారు. దాని విషయములో నా మార్గము నాకున్నది అని అంటారు. "నీవు నీకై నీవు చనిపోయి, వాక్యమును (ఆయనను) అంగీంకరించనంతవరకు నీవు క్రీస్తును కనుగొనలేవు, అప్పుడు నీవు జీవాన్ని కనుగొంటావు.

అందుచేత యేసు చెప్పాడు, "నీవు తిరిగి జన్మించవలసియున్నది". నీవు తిరిగి జన్మించుటకుగాను నీకై నీవు గతించిపోయి చనిపోవలసియున్నది, అప్పుడు క్రీస్తు ఆత్మ నీలోనికి వస్తుంది. అప్పుడు నీవు నీవాడవుకాదు, అది నీలోయున్న క్రీస్తు, పరిశుద్ధాత్మ. పౌలు అన్నాడు. "నేను దినదినము చనిపోవుచున్నాను, (1కొరింధీ. 15:31), ఇంకను జీవించువాడను నేనే కాదు, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు". (గలతీ 2:19-20), చూశారా?, క్రీస్తు......

ఇప్పుడు, వారంటారు, "అమితమైన మతము నిన్ను వెట్టివానిగా చేస్తుంది". అమితమైన పొరపాటు నిన్ను వెట్టివానిగా చేస్తుంది. కాని యేసుక్రీస్తు యొక్క మతము, నీవు వెట్టివాడవైనట్లైతే, అది నిన్ను సరైన మనసుతో నిన్ను ఉంచుతుంది. చూశారా? నీవు తిరిగి జన్మించనంతవరకు నీవు సరికాదు. నీవు తిరిగి జన్మించనంతవరకు మానసికముగా నీవు సరైనస్థితిలో యుండవు. ఒక మనిషి తిరిగి జన్మించనంతవరకు, అతని ప్రాచీన స్వభావము తీసివేయబడి, దేవుని ఆత్మ దాని స్థానములో ఏలువరకు, అతడు హృదయములో ఒక జంతువైయున్నాడు. అది అతనిని సర్వసత్యములోనికి మరియు వెలుగలోనికి అతనిని నడిపించును. అది నిజము. ఒక మనిషి దానిని చేయనపుడు, మరియు దానిని ఎరుగకపోవుట అతడు నరకములో బందింపబడియున్నాడు, అతని మనస్సులో ఏదో లోపమున్నది. ఎందుకని, ప్రజలు దానిని స్వీకరించరు. ఎందుకు?.

వారు వైద్యునియొక్క మందును (క్రొత్తజన్మను) తీసుకొనుటకు నిరాకరించుదురు.

ఇప్పుడు అబద్ధ ఉపదేశకులు అబద్ధ జన్మలను తెస్తారు. నిజమైన ప్రవక్తలు వాక్యమును తెస్తారు, వాక్య జన్మను (క్రీస్తును) తెస్తారు. అబద్ధ ప్రవక్తలు, అబద్ధపు జన్మను తెస్తారు. అనగా అబద్ధపు సంఘములు, అబద్ధపు సిద్ధాంతములు, సంఘశాఖలు జన్మను తెస్తారు. నీవు ఇక్కడేయున్నావు. పెంతెకొస్తు సోదరుడా, అబద్ధపు ఉద్రేకములు, అతడు భాషలతో మాట్లాడానని, అతడు పరిశుద్ధాత్మను పొందియున్నాడని, ఒక మనిషికి వారు చెపుతారు. దయ్యములు భాషలతో మాట్లాడుట నేను చూశాను. వారు పెన్సిళ్ళను క్రిందపడవేసినపుడు . అవి అన్య భాషలు వ్రాసినవి, దానివలన ఏమి ఉపయోగములేదు. చూశారా, అది ఒక జీవముగా వుండవలసియున్నది. వారి ఫలము వలన వారిని మీరు తెలుసుకొందురురు.. "బ్రదర్. బ్రెనోం, మీరు భాషలతో మాట్లాడటాన్ని మీరు నమ్ముతారా? "అవునండి," "మీరు కేకలు వేయటాన్ని నమ్ముతారా?" అవునండి. ఒక క్రైస్తవుడుగా నేను దానిని నమ్ముతాను. నేను దేవుని వాక్యమును నమ్ముతాను. కాని దానిని బలపరుచుటకు అక్కడ జీవములేనట్లైతే...

కూరుకుపోయిన ఒక చొక్కాయి అక్కడి నుండి బయటకురా, “దేవునికి మహిమ, హల్లెలూయ”, ఇప్పుడు చెప్పండి, అది క్రీస్తా? క్రీస్తు దీనుడు, సాత్వికుడు, మృదువైనవాడు,

వినండి, ఇప్పుడు నేను ఒక సంగతి చెప్పుచున్నాను, మీరు వినాలని కోరుచున్నాను. అలాటి తప్పు గర్భధారణలు (ఒక అబద్దపు గర్భధారణ అనగా ఏమిటో మీకు తెలుసా?) లక్షలమంది అబద్ధపు పుట్టుకలోనికి నడిపించుచున్నవి. అబద్ధపు ఉపదేశకులు ప్రజలను ఒక ఉద్రేకమను నమ్మునట్లు చేస్తారు. “నీవు అంతటా ఊగిపోయావు కాబట్టి, నీవు దానిని పొందావు. ఓ, కారణము ఒక వింతైన అనుభూతి నీమీదుగా వెళ్ళినందున, నీముందు వెలుగులు కనబడినందున, నీవు గ్రుడ్డివాడిపై తత్తరపడ్డావు. అది ఏలియా అంగీ నీమీద ఉంచబడినది. అది నిజము, నీవు దానిని పొందావు, ఓ, నీవు ఏమైయున్నావో నీకు తెలుసా? నీవు ప్రత్యక్షపర్చబడిన దేవుని కుమారుడవు”. నిన్ను నీవు ఎక్కడ కనుగొంటావు? ఓడిపోయిన స్థితిలో. అది నిజము, నీవు దానిని పొందావు. ఓ, నీవు ఏమైయున్నావో నీకు తెలుసా? నీవు ప్రత్యక్షపర్చబడిన దేవుని కుమారుడవు”, నిన్ను నీవు ఎక్కడ కనుగొంటావు? ఓడిపోయిన స్థితిలో. అది నిజము, “దేవుని మహిమ. ఒకరాత్రి నేను ప్రార్ధనకు వెళ్ళాను, నాకు ఒక కల వచ్చినది?” ఓ, అవును, “ఓ, నేను అది, ఇది చూశాను... అవును. నీవు కలలను నమ్మవద్దు?” అవునండి, నేను నమ్మను. కాని ఆకలను దేవుని వాక్యము సమర్ధించినట్లైతే, అప్పుడు ఆకల తప్పు. ఇది సత్యమైయున్నది. దీనిలో వుండండి.. అవునండి. లక్షలమందిని అబద్ధపు జన్మలోనికి నడిపించును, కొంచెము ఆలోచించండి...

నీవు దేవుని ద్వారా పుట్టినట్లైతే, వాక్యపు నలములతో నీవు కడుగబడినట్లైతే, (ఎఫెసీ 5:25-27), దేవునినమ్మి లోకసంబంధమైన కార్యక్రమములనుండి వేరు చేయబడినట్లైతే, నీవు చనిపోయియున్నావు. నీవు నీ సొంత ఆలోచనకు చనిపోయివున్నావు, నీసొంత తలంపులకు చనిపోయివున్నావు, దేవుని వాక్యమునకు తప్ప ప్రతిదానికీ నీవు చనిపోయియున్నావు. (కొలస్సీ 3:1-4), అది నీలో జీవించును, తిరిగి నీ గుండా పనిచేయును, అది దేవుని వాక్యమని ఋజువు చేయుచున్నది. నీవంటావు, “నేను లోకమునకు చనిపోయియున్నాను. నేను లోకమునకు చనిపోయియున్నాను, బ్రదర్. బ్రైన్హాం”, దేవుని వాక్యమును కాదనగలరా?.

యేసు అన్నాడు, “నమ్మిన వారివలన ఈసూచిక క్రియలు కనబడును”. ఇప్పుడు తిరిగి జన్మించుట అనగా ఏమిటో మనము లోతుకు వెళ్ళుచున్నాము. చూశారా?

ఇంకా కోపములు, ఇంకా తుచ్ఛమైన మనస్సు, తలబిరుసుతనము, ఎవరైనా నీగురించి ఏదైనా చెప్పినట్లైతే, నీవు తిన్నగా నిలబడి పోట్లాడుటకు సిద్ధపడటం, అప్పుడు అది దేవుని ఆత్మద్వారా తిరిగి జన్మించుటయేనా? లేదు, దేవుని ఆత్మ ఆరీతిగా చెయ్యదు. లేదు. దేవుని ఆత్మ దీనమైనది, సాత్వికమైనది, తియ్యనిది, దీర్ఘశాంతముతో కూడినది. అది దేవుడైయున్నాడు. ఓ.

కాని వారు ఇంకనూ ఆసంఘశాఖతోనే అంటిపెట్టుకొని, భాషలు మాట్లాడుచు, ప్రవర్తించుచూ, అలాటి పనులన్ని చేస్తారు. వారు వాటిని చేస్తారని యేసు చెప్పాడు. “పైకి భక్తిగలవారివలె యుంటారు” (2తిమోతి 3:1-5), అది వారి తండ్రికాబట్టి వారు దానితోనే అతుక్కుపోతారు. వారు ఆశాఖా తండ్రికి పుట్టియున్నారు. కాని నీవు దేవుని ద్వారా పుట్టినట్లైతే, ఇది నీతండ్రియైయున్నాడు, ఆయన వాక్యమైయున్నాడు, వాక్యము. నీవు ఎన్ని అనుభూతులు కలిగియున్నను లెక్కలేదు, నీవు లోకమునకు చనిపోయి క్రీస్తులో సజీవము కానంతవరకు, నీవు ఇంకనూ సాతాను బిడ్డవే.

ఒక ఆత్మ అది మంచిదైనా, చెడ్డదైనా, మరణము దానిని మార్చలేదు. ఆత్మ అంటే ఏమిటో, దాని మీద మాట్లాడుటకు ముందు నేను ఇక్కడ ఎన్నో లేఖములు వ్రాసియుంచారు. ఆత్మ అనగా ఏమిటి? అది నీవై యున్నావు. నీవు ఆత్మయైయున్నావు, అది నీలోని భాగము. నీవు చనిపోయినపుడు, ఆత్మ ఎన్నడైనను ఏ ఆకారములో యున్నదో, ఆవిధముగానే అది వెళ్ళి పోవును. అది దాని గమ్యమునకు వెళ్ళిపోవును. నీవు దాని కొరకు ఎంత చేసినను, నీవు దానిని పైకి లాగలేవు, ఆత్మ మార్చబడవలసియున్నది, తిరిగి జన్మించవలసియున్నది.

పరిశుద్ధాత్మ స్థానములో దానికి బదులుగా ఏదో అనుభూతిని పొందుటకు ప్రయత్నించవద్దు. నూతన జన్మవచ్చినపుడు, నీవు మార్పుచెందియున్నావు. నీవు దానిని ఋజువు చేస్తుంది. నీవు నడుచుచుండగా, నీప్రేమ, శాంతి, దీర్ఘశాంతము, దీనత్వము, మృధుత్వము, సహనము, అది నీవైయున్నావు. మరియు సర్వలోకము నీలోని క్రీస్తు యొక్క ప్రతిబింబమును చూస్తుంది.

ఇప్పుడు భాషలతో మాట్లాడుట, కేకలు వేయుట, కేవలము ఆవిధమైన జీవితమును అనుసరించుచున్న గుణలక్షణములైయున్నవి. నీవు ఆగుణలక్షణములను తీసుకొని అనుకరించవచ్చు, మరియు ఎన్నడూ ఆజీవితమును నీవు కలిగియుండక పోవచ్చును. మనము దానిని చూస్తాము. అది యదార్ధమని మీలో ఎంతమందికి తెలియును? నిశ్చయముగా, ఖచ్చితముగా నీవు చేస్తావు. ఓ, నీ చుట్టూ దానిని చూస్తావు.

కాబట్టి నీవు ఆజీవితమును జీవించనంతవరకు, అది పరిశుద్ధాత్మకు ఋజువు అని నీవు ఏమాత్రము చెప్పలేవు. దానిని సమర్ధించే జీవితము నీకున్నట్లైతే, నీవు భాషలతో మాట్లాడగోరినట్లైతే, అది పరిపూర్ణముగా మంచిదే. అది మంచిది. నీవు కేకలు వేయగోరినట్లైతే, మంచిది, అది చక్కగా వున్నది. నేనునూ కేకలు వేస్తాను. కొన్నిసార్లు ఎంతో సంతోషముగా వుంటాను, కనీసము బూట్లుకూడా వేసుకోను. వారిలో నుండి ఎగిరి దూకాలనుకొంటాను. అది అద్భుతము. నేను దానిని నమ్ముతాను.

=వటవతీవఅ్వం:

1. ప్రసవ నొప్పులు. 13, 27
2. దయ్యపు శాస్త్రం. భౌతిక” 56-57
3. విత్తనం తొక్కతో వారసురాలు కాదు (65-0218) పేజి. 48-50.
4. సుర సంఘకాలం. 7సం॥ కాలము. పేజి. 154

   ఎఫెసు సంఘకాలం” 7 సం॥ కాలము. పేరా. 96-97
5. క్రైస్తవ్యము యొక్క అనుకరవాది. పేరా. 110-114.
6. నీ జీవితం సువార్తకు యోక్యముగా ఉన్నదా. పేరా. 37-153
7. వారి కన్నులు తెరవబడెను. పేరా. 88.
8. “అయ్యలారా, మేము యేసును చూచెదము. పేజి. 15 30.
9. అంత్యకాల వర్తమానము. పేరా. 57.
10. ఎందుచేత? (60-0309) పేరా. 19

    నీవు తప్పక తిరిగి జన్మించవలెను. పేరా. 129-131, 107-111.